విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 16, అక్టోబరు 2024 | 8 పేజీలు

బాధితులకు అండగా పోలీసులు

- ప్రజలతో స్నేహపూర్వకం

-బహిరంగ ప్రదేశాల్లో మద్యంసేవించడం నేరం:ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

విశాలాంధ్ర-కమలాపురం/ యర్రగుంట్ల : వివిధ సమస్యలపై పోలీసులను ఆశ్రయించే బాధితులకు అండ గా నిలవడం ద్వారా వారికి న్యాయంజరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్‌రాజు సూచించారు. మంగళవారం ఎస్పీ హర్ష వర్ధన్‌రాజు కమలాపురం పోలీసుస్టేషన్‌ను సందర్శించి రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన కేసుల నమోదు, దర్యాప్తు వంటి అంశాలపై ఇక్కడి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌కు వచ్చే వారితో స్నేహపూర్వ కంగా మెలగడం ద్వారా పోలీసు శాఖపై నమ్మకం పెరిగేలా వ్యవహారం చాల్సి ఉంటుంద న్నారు. గంజాయి విక్ర యాలపై జిల్లా వ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నేరంగా పరిగణిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ రోషన్‌తో పాటు ఎస్ఐ పాల్గొన్నారు.

జనావాసాల మధ్య ..

మద్యం షాపులు ఏర్పాటు చేయొద్దు

ప్రొద్దుటూరుల వసంతపేట, సాయిబాబా కొట్టాలులో మద్యం షాపు రద్దు చేయాలి

కలెక్టరేట్ వద్ద ఆందోళనలో వైఎస్ఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి గాలిచంద్ర డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రొద్దుటూరు పట్టణం, వసంతపేట, సాయిబాబా కొట్టాలులో జనావాసాల మధ్యలో మద్యం షాపు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని మంగళవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణం, వసంతపేట, సాయిబాబా కొట్టాలులో సాయిబాబా గుడి ప్రక్కన గాయత్రి దేవి దేవాలయము మరియు శ్రీ రాఘవేంద్రస్వామి దేవాలయము వీటితో పాటు దగ్గరలో మునిసిపల్ హైస్కూల్ వున్నది. కనీసం పది అడుగుల దూరం కూడా లేకుండా దేవస్థానములు మరియు స్కూల్ దగ్గర బ్రాంది షాపును నిర్వహించుటకు గాకు రూము బాడుగకు ఇస్తున్నారు అన్నారు. ఈ వీధి నందు బ్రాంది షాపు ఏర్పాటు చేయడం వలన సాయిబాబా కొట్టాల్ వీధి, వసంతపేట ప్రజలెల్లరు ఈ వీధి గుండా దేవస్థానములకు వెళ్ళు భక్తాదులకు, మహిళలకు మరియు హైస్కూల్కు వెళ్ళే చిన్నారులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. రూము యజమాని ఉమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు అనే ఆర్ఎస్ఎస్ కార్యకర్త బ్రాందీ షాపుకు బాడుగకు ఇవ్వకూడదని ప్రజలు కోరగా అతను అందరినీ దుర్భాషలాడుతూ తనకు బాడుగ ముఖ్యమని ప్రజలు ఏమైపోయినా తనకు సంబంధం లేదని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాల క్రితం ఇదే ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటును వ్యతిరేకిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం చేసి మద్యం షాపును రద్దు చేయించారు అన్నారు. ప్రజల మాన ప్రాణాలకు నేను రక్షణ లేని మద్యం షాపు ఏర్పాటును తక్షణం రద్దు చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఆందోళన అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ కు వినతి పత్రం ఇచ్చి ఫిర్యాదు చేయగా తక్షణం ఎక్సైజ్ అధికారులను ఆదేశించి విచారించి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసి బాదుల్లా, గంగా సురేష్, వెంకటసుబ్బయ్య వి. వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల విపత్తును..

సమర్థవంతంగా ఎదుర్కొంటాం

కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాగల రెండు రోజులపాటు అన్నమయ్య జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ, అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతా వరణ శాఖ సూచనతో భారీ వర్షాల విపత్తును సమర్థ వంతం గా ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధుని క సాంకేతికతను వినియోగిస్తు తీసుకోవాల్సిన చర్యలపై అధికా రులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇందులో భాగంగా రాజంపేట డివిజన్ రైల్వే కోడూరు మండలంలో చెరువులు, నదులు, గతంలో వరదలు వర్షాలకు గురైన కాలనీలలో తాజా పరిస్థితిని అంచనా వేయడానికి మంగళవారం డ్రోన్లను వినియోగించడం జరిగింది. జిల్లాలో 14 నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కోడూరుకు అత్యధిక వర్ష పాతం సూచన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవడానికి సెట్టిగుంట గ్రామ చెరువు, గుంజనా నది పరిధిలోని ధర్మపురం కాలనీ, ఆంజనేయ కాలనీ, గాండ్ల కాలనీ, నరసరాం పేటలలో డ్రోన్ల ద్వారా సర్వే చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయడం జరుగుతోంది. భారీ వర్షాలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి నందలి జిల్లా కలెక్టరేట్ నందు 08561-293006 నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ లో 24/7 ప్రకారం సిబ్బందిని విధులకు నియమించడం జరిగింది.

ఏనుగుల గుంపు బీభత్సం

రైతును తొక్కి చంపిన ఏనుగులు

-6లో

లోతట్టు ప్రాంతాల ప్రజలు..

అప్రమత్తంగా ఉండాలి

సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్

విశాలాంధ్ర-మదనపల్లె: తుఫాన్ ప్రభావంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు రాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టా మని సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ తెలిపా రు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్ ప్రభావంతో రానున్న మూడు రోజులు తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. వర్షపు నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. త్రాగునీటి శుభ్రత విషయంలో చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్, నీటి సాంద్రత పరీక్షలు

-5లో

అన్న క్యాంటీన్లకు ఆదరణ

బారులు తీరుతున్న ప్రజలు- కడుపునిండా భోజనం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నిరుపేదలకు పట్టెడన్నం తక్కువ ధరకు అందించే లక్ష్యంతో నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ల కు ఆదరణ లభిస్తోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన పేద ప్రజలు ఇవి అందుబాటులోకి రావడంతో బారులు తీరుతున్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు సరఫరా చేస్తుండగా సిబ్బంది వాటిని ప్రజలకు అందిస్తున్నా రు. అన్నా క్యాంటీన్లకు వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఇక్కడ భోజనం చేసేందుకు వచ్చినవారికి రూ.5కి టోకన్లు జారీ చేస్తున్నారు. ఈ టోకెన్ ఇచ్చిన వారికి వారు నిర్ణయించిన పరిమాణంలో ఆహారం అందిస్తు న్నారు. నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగు, ఎర్రగుంట్ల పురపాలికలో ఈ క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రతిరోజు వందలాది మందికి అల్పాహారం మధ్యాహ్నం, రాత్రి భోజనం అందుబాటులో ఉంచుతున్నారు. డిమాండ్‌ను బట్టి ఆహారం సరఫరా చేస్తున్నారు. అన్నా క్యాంటీన్లలో జరుగుతున్న కార్యకలాపాలను నిత్యం పరిశీలించు కునేందుకు వీలుగా సీసీ కెమెరాలను అమర్చారు. ఒకపూట జారీ చేసిన టోకెన్లు అదే సమయంలో ఉపయోగించుకోవాల్సి ఉంటోంది. అన్ని రకాల సదుపాయాలు కల్పించడంతో నిరుపేదలు అన్నాక్యాంటీన్ల వద్దకు భారీగా చేరుకొని భోజనాలు చేస్తున్నారు. ఉదయం 7.30 నిముషాల నుంచి 10 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం 12.30 నుంచి 3 గంటల వరకు

-2లో

నేలకొరిగిన వరి పంట పరిశీలన...

విశాలాంధ్ర - వల్లూరు : అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు నేలకొరిగిన వరి పంటను జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు పరిశీలించారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలు గారి పల్లె గ్రామంలో నేలకొరిగిన వరి పంటను మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో వరి పొలాలు నీరు నిల్వ ఉండకుండా మురుగునీరు తొలగించి రైతులు జాగ్రత్త తీసుకోవాలని తెలియజేశారు. వాన తాకిడికి నేలకొరిగిన వరి కుదుళ్లను నిలబెట్టి గుంపులుగా కట్టి గింజ మొలకెత్తకుండా ,రంగు మారకుండా లీటర్ నీటికి 50 గ్రాముల ఉప్పు కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. వరిలో పాము కూడు తెగులు తగలకుండా వర్షం తగ్గిన వెంటనే హెక్సాకోనో జోలో రెండు మిల్లీలీటర్లకు లేదా, ప్రోటీకోనజల్ ఒక మిల్లి మీ లీటర్ నీటిని కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సురేఖ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో అణు పితామహుడు, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులకు అబ్దుల్ కలాం జీవితం భారతదేశానికి అణు పరీక్షలు చేసి మిస్సైల్ పితామహుడుగా దేశ అభివృద్ధి కోసమే వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలనీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభమూర్తి తెలిపారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు, బసిరెడ్డి, హిదయతుల్ల, ప్రేమ్‌కుమార్, బొల్లు రామమోహన్, గురురత్నం, అశోక్, ప్రవీణ్, నాగభూషణం, శివనారాయణ, నాగసుబ్బారెడ్డి, మహేంద్ర, ప్రవీణ్, మహేష్, రాహుల్, షంశీర్, శ్రీనివాసులు, తిరుపాళ్, ప్రతాప్,నాన్ టీచింగ్ వారు సత్యం, కిషోర్, దేవదాస్, అమీర్ పాల్గొన్నారు.

వర్షపు నీటిలో వరిగింజ మునిగితే ఉప్పును పిచికారి చేయాలి :ఏఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరి బాగా పండి ఒరిగిపోయి వర్షపు నీటిలో వరిగింజ మునిగితే మొలకెత్తకుండా ఉండేందుకు 50 గ్రాములు ఉప్పు లీటరు నీటిలో బాగా కలిపి వరిగింజ తడిచేటట్టు పిచికారి చేయాలని మండల వ్యవసాయ అదికారి జి. సుధాకర్ రైతులకు సూచించారు. మంగళవారం యానాదిపల్లి, శెట్టిగుంట గ్రామాలలో జరిగిన పొలంబడి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కనుక నాలుగు రోజుల పాటు వరికోత పనులు వాయిదా వేసుకోవాల న్నారు. శెట్టిగుంట పశు వైద్య అదికారి ప్రతాప్ మాట్లాడుతూ భారీ వర్షాల సమయంలో పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించి జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.పశువులను విద్యుత్ స్థంబాలకు కట్ట కూడదన్నారు.వర్షాల సమయంలో పశు వైద్యుల సూచనలు సలహాలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విహెచ్ ఎ శిరిష,విఎఎ షాన్ వాజ్, మార్కెటింగ్ సిబ్బంది, స్థానిక పెద్దలు యర్రగుండ్ల నీలకంఠయ్య, సాలాపక్షి చంద్రశేఖర్,బల్లెపల్లి భాస్కర్, రైతులు తదితరులు పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

పల్లె పండుగ వారోత్సవాలతో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలో ఉన్న గ్రామాలలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ప్రతి పంచాయతీల అభివృద్ధిలో భాగంగా ముడమాల పంచాయతీ అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి. మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి పర్యవేక్షణలో భూమి పూజ కార్యక్రమం మల్లెపల్లె సర్పంచ్ భర్త వేమిరెడ్డి మునిరెడ్డి, ఉపాధి హామీ పథకం ద్వారా పల్లె పండగ కార్యక్రమంతో మల్లెపల్లి పంచాయతీ శ్రీరాంనగర్ సిసి రోడ్డుకు ఐదు లక్షల రూపాయలు, మల్లెపల్లె ఎంపీపీ పాఠశాలకు కాంపౌం డ్ వాల్ లక్షల3.38 వేల రూపాయలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగ భూమి పూజ కార్యక్రమం చేపట్టి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మాట్లాడు తూ ప్రభుత్వం చేపట్టిన పల్లె పండగ కార్యక్రమంతో పంచాయతీలు ఉన్న గ్రామాలు అభివృద్ధి కోసం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందులో భాగంగానే బి మఠం మండలానికి భారీగా నిధులు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ముడమాల సీసీ రోడ్లను పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. సిద్దయ్య గారి మఠం మెయిన్ రోడ్‌లో నుండి అన్నదాన సత్రం వర్క్ సిసి రోడ్డు పది లక్షల రూపాయలతో పూజ కార్యక్రమం చేపట్టారు. రేకలకుంటకు పంచాయతీకి సిసి రోడ్లు, చీకటి వారి పల్లె బాదాయపల్లె గ్రామానికి ఒక కోటి 25 లక్షల రూపా యలు, పలుగు రాళ్లపల్లె కొత్తపల్లి 30 లక్షలు రూపాయలతో సి సి రోడ్డు పనులు ముడమాల పంచాయతీ, సిద్ధగారి మఠం, సిసి రోడ్డుకు 10 లక్షల రూపాయలు ముడమాలకు ఐదు లక్షలు పెద్దిరాజు పల్లె జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్‌కు 10 లక్షలు, దిరసవంచ పంచాయతీకి 30 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టారు. ఎర్రంపల్లె ఆరు లక్షలు రూపాయలు, నరసన్న పల్లె గ్రామంలో 5 లక్షలు, సోమిరెడ్డి పల్లె 5 లక్షల రూపాయలు, బొగ్గుల వారి పల్లె, 14 లక్షలు సీసీ రోడ్డుకు భాకరాపేట 15 లక్షలు సీసీ రోడ్లు, ఎస్సీ కాలనీ పలుగురాళ్లపల్లె సిసి రోడ్లకు నిధులు కేటాయించాలని త్వరలో ఇది కూడా పల్లె పండగ భాగంగా భూమి పూజ కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీవో హరికృష్ణ, ఈసీ జగన్మోహన్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్, రేణుక, పంచాయతీ కార్యదర్శి, సంజీవరెడ్డి, సచివాలయం ప్రసాద్, తెలుగుదేశం పార్టీ, నాయకులు ఆదిపోయిన రమణ యాదవ్, కానాల మల్లికార్జున రెడ్డి, సాంబశివరెడ్డి, పూజ, శివ యాదవ్, సుధాకర్ యాదవ్, నాగ యాదవ్, రామకృష్ణ, శ్రీనివాసులు, సిద్దయ్య, రమేష్, మాజీ ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారత భూమిని కాలుష్య రహిత భూమిగా చేయాలన్నా సంకల్పంతో ప్రతి భారతీయుడు నడుంబిగించి మనకు జన్మనిచ్చిన అమ్మపేరు తో ఒక మొక్కను నాటి పెంచాలని గాంధీనగర్ హై స్కూల్ హెచ్.ఏం పుష్పకుమారి అన్నారు. నెహ్రు యువ కేంద్ర కడప వారి సహకారంతో జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కడప స్థానిక గాంధీనగర్ హైస్కూల్లో నిర్వహించిన అమ్మ పేరు తో ఒక మొక్క నాటుదాం అనే కార్యక్రమం లో ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఆమె మాట్లాడుతూ చెట్లను నాటి పెంచడం బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ జన్మనిచ్చిన అమ్మను ఎంత గా ప్రేమించి జాగ్రత్తగా వారిని చూసుకుంటామే అలాగే ప్రకృతిని ప్రేమించాలని అందుకు నిదర్శనంగా మొక్కలు నాటి పెంచాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రమేష్, మేరీ, రాజ్యలక్ష్మి, సంస్థ సభ్యులు సంస్థ సభ్యులు కాశీవిశ్వనాద్ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లకు ఆధరణ

(మొదటి పేజీ తరువాయి) రాత్రి భోజనం 7.30 నుంచి 9 గంటల వరకు వారంలో ఒకరోజు ప్రత్యేక భోజనం వడ్డిస్తారు. ఆదివారం సెలవు దినంగా ప్రకటిస్తున్నారు. అల్పాహారం కింద ఇడ్లీ, చట్నీ, పొడి, సాంబారు, పూరీ, కుర్మా, ఉప్మా, మిక్చర్, పొంగల్, భోజనం అన్నం, కూర, పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి, అన్నం 400 గ్రాములు, కూర 100 గ్రాములు. సాంబారు 150 గ్రాము లు, మిక్చర్ 25 గ్రాములు,పప్పు, సాంబారు 120 గ్రాములు, పచ్చడి 15 గ్రాములు, పెరుగు 75 గ్రాములుగా పంపిణీ చేయడం జరుగుతోంది.

మద్యం షాపులు దక్కింది వీరికే

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలానికి రెండు మద్యం షాపులకు షాపు నెంబర్ 36 బుడిచెర్ల వెంకటేష్, 37 నెంబర్‌కి గజ్జల బాల వెంకటేశుకు దక్కించుకున్నారు. ఒంటిమిట్ట మండలానికి రెండు మద్యం షాపులకు దరఖాస్తుల ఆహ్వానించారు. దీనికి సంబంధించి కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో లాటరీ తీశారు. లాటరీలో వీరిద్దరూ మద్యం షాపులు దక్కించుకున్నారు.

అంగన్వాడి పాలు కుక్కల పాలు

విశాలాంధ్ర -రామసముద్రం : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీలలో గర్భిణీ స్త్రీలకు పిల్లలకు అందించే పాలు కుక్కల పాలయ్యాయి. మంగళవారం మండల కేంద్ర మైన రామసముద్రం ఎగువ ఎస్సీ కాలనీసమీపంలో పోషక విలువలు పెంచే విజయ పాల ప్యాకెట్లు పారవేయడం తో వాటిని కుక్కలు చింపి తాగుతున్నాయి. ప్రభుత్వ ఆశయం గొప్పదైన క్షేత్రస్థాయిలో అంగన్వాడీ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఇలాంటి వి ప్రజలు మండిపడుతున్నారు. ప్రభు త్వం మారిన అధికారుల తీరు మారలేదు అనేందుకు ఉదాహరణ ఇలాంటి సంఘటనలని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.



ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణ

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు శ్రీ వెంకటసాయి కోచింగ్ సెంటర్ తరపున ఉచిత డీఎస్సీ శిక్షణ ఇస్తున్నట్లు సెంటర్ డైరెక్టర్ టి. దామోదర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు 60 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీంతో పాటు ఉచిత హాస్టల్ వసతి కూడా ఉంటుందన్నారు. ఇది కేవలం 100 మందికి మాత్రమే పరిమితమన్నారు. కావున శ్రీ వెంకటసాయి కోచింగ్ సెంటర్‌ను సంప్రదించి మీ పేరుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి కడప జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత డీఎస్సీ శిక్షణకు దరఖాస్తు చేసుకొనే చివరి తేదీ ఈనెల 21 అని తెలిపారు. వివరాలకు 9346634795, 9014803964 నెంబర్లను సంప్రదించాలన్నారు.

పోలీస్ సిబ్బందికి యూనిఫామ్ వితరణ

విశాలాంధ్ర - రామాపురం : రామాపురం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న 25 మంది కానిస్టేబుళ్లకు యూనిఫామ్ బిట్స్ కాలేజ్ చైర్మన్ భాస్కర్ మంగళవారం సబ్ ఇన్స్పెక్టర్ వెంకట సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసులకు యూనిఫామ్ వితరణ చేయడం సంతోషమని బిట్స్ కాలేజీ చైర్మన్. మన్నేరు భాస్కర్ ను ఆయన అభినందించారు బిట్స్ కాలేజ్ చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ దేశం కోసం బయట శత్రువులతో సైనికులు పోరాడుతుంటే దేశంలో సమాజానికి నష్టం కలిగించే అసాంఘిక శక్తులతో పోరాటం చేస్తున్న పోలీసులకు తన వంతు సహాయంగా రామపురం పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న సిబ్బందికి యూనిఫాం అందజేయడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాన్ని ధ్వంసం చేసిన దుండగులు

విశాలాంధ్ర-మదనపల్లె: మొలకల చెరువు సమీపంలోని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయాన్ని అర్ధరాత్రి గుర్తుతెలి యని దుండ గులు ధ్వంసం చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. మంగళవారం వెలుగుచూసిన ఘటనపై స్థానికుల కథనం.. అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం లోని మొల కలచెరువుకు ఆనుకుని ఉన్న శ్రీ అభయాం జనేయ స్వామి వారి ఆలయాన్ని అర్ధరాత్రి వేళ గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి కూలదోశారు. స్థానిక ఆర్ఎస్ఎస్, బిజెపి, విహెచ్పి నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర- మదనపల్లె: మదనపల్లి దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందం ఆధ్వర్యం లో ఘనంగా 93వ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా గ్రామ జ్యోతి సర్విస్ సొసైటీ బి సుభద్రమ్మ హాజరయ్యారు. ఆమెకి చిన్నారులు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్, కోశాధికారి పట్నం గిరిజమ్మాల్ , అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు, జనరల్ సెక్రెటరీ ఏ కవిత రాణి, గ్రామ జ్యోతి సర్విస్ సొసైటీ సుభద్రమ్మ, చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది మరియు ఆనంద వృద్ధాశ్రమం వృద్ధులు మరియు చిన్నారులు పద్మ విభూషణ్, పద్మ భూషణ్, భారతరత్న, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా పేపర్ బాయ్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందం మాట్లాడుతూ ఒక పేపర్ బాయ్ గా ఉన్న భారత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారు ప్రస్తుత భావితరానికి మరియు విద్యార్థులకు ఎప్పుడూ స్ఫూర్తిదాయకంగా విద్యార్థులు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలను చిన్నారులు పాటలు మరియు ఉపన్యాసాలతో ఆకట్టుకున్నారు.

వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి సభ్యత్వం

పోతు గుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర - రాజంపేట: వికసిత్ భారత్ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం రాజంపేటలోని వివిధ ప్రాంతాల్లో బిజెపి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా రాజంపేట ప్రజలకు నరేంద్ర మోడీ అభిమానులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందన్నారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని,రాజంపేట అసెంబ్లీలో ఇప్పటికే సుమారు 15 వేల సభ్యత్వం చేయడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ 2047 నిక్షిత్ భారత లక్ష్యంగా పనిచేస్తున్న సంద ర్భంగా వారికి మద్దతుగా అధిక సంఖ్యలో మనందరం సభ్యత్వం తీసుకొని మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, బిజెపి మాజీ మండల అధ్యక్షురాలు ప్రభావతి, బిజెపి నాయకులు పవన్, శ్రీనివాసులు, రమణారెడ్డి పాల్గొన్నారు.

దార్శనికుడు అబ్దుల్ కలాం

విశాలాంధ్ర - రాజంపేట: మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం సేవా, విద్యా గుణంలోనూ దార్శనికుడు అని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ తెలిపారు. మంగళవారం బిజెపి పార్లమెంటు కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ దేశానికి కలాం చేసిన సేవలు గురించి కొనియాడారు. దేశ యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శి సమ్మెట నరేంద్ర రాజు, బిజెపి నాయకులు తోట రామయ్య, జనసేన నాయకులు అబ్బిగారి గోపాల్, హరి రాజు, రవి, రమణయ్య, హరి, చిన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర - కడప : పొలంపల్లె గ్రామంలో మంగళవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమం మరియు సామాజిక తనిఖీ కొరకు పంట నమోదు లిస్టులను సచివాలయం నందు గ్రామ సభ నిర్వహించి చదివి వినిపించడం ప్రదర్శించడం జరిగినది.ఈ సందర్భంగా మండల వ్యవ సాయ అధికారి ఎస్వీ. సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పంట నమోదు జాబితా నందు ఏవైనా తప్పులు ఉన్నట్లు యితే 16 .10. 2024 నాడు వ్యవసాయ శాఖ సిబ్బంది దృష్టికి తీసుకొని వచ్చి తప్పులను సరి చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా పొలంపల్లె గ్రామం నందు వరి పంట పొలాలను పరిశీలించి వరిలో కొనలు ఎర్రబడడం గమనించి ఇది బ్యాక్టీరియా వలన కలిగే తెగులు అని, దీని ఉధృతి తగ్గించుకోవడానికి ప్లాన్టో మైసిన్ 200 గ్రాములు లేదా స్ట్రెప్టో సైక్లిన్ 30 గ్రాములు,కాపరాక్షి ఫ్లోరైడ్ 200 గ్రాములు, ఎకరానికి పిచికారి చేసుకోవాలి. మరియు ఫాటోస్ ఎకరానికి 15 నుంచి 20 కేజీల చొప్పున వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె. వి. కె కోఆర్డినేటర్ డాక్టర్ అంకయ్య కుమార్ మరియు ఏ ఈ ఓ లు పావని, మహారాజ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు భూమి పూజ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం ఎన్ ఎర్రబల్లి పంచాయతీ నందు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సి సి రోడ్లు మరియు మెటల్ రోడ్లుకు భూమి పూజ చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి సర్పంచ్ గోవిందమ్మ,టిడిపి మండల ఇన్చార్జి బీమయ్య, టిడిపి నాయకులు కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మనోహర్ యాదవ్, మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ నాయుడు, పిఆర్ఏఈ మధుసూదన్ బాబు, పిఆర్ డి ఈ ఓ సుధాకర్, ఉపాధి,ఈ సి ప్రతాప్ మరియు సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు గ్రామప్రజలు పాల్గొనడం జరిగింది.

పెట్టుబడి సాయం ఎప్పుడు ఇస్తారు : సిపిఐ

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని రైతులకు ఇవ్వాల్సిన పెట్టుబడి సాయం (రైతు భరోసా) ఇప్పటికి రైతులు ఇవ్వకపోవడం సిపిఐ మండల కార్యదర్శులు హృదయనాద్ నారాయణ, బి.మఠం మండల నాయకులు పెద్దుల్లపల్లె ప్రభాకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పెట్టుబడి సాయం రైతులకు అండగా ఉండేదని గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు భరోసా సరైన సమయానికి రైతులు అందించి రైతులకు అండగా నిలిచాయని అయితే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పెట్టుబడి సాయం 20,000 ఇస్తామని మాయమాటలు చెప్పి రైతుల ఓట్లు దన్నుకొని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే మరిచిందని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం చెప్పిన ప్రకారం రెండుసార్లు రైతుల ఖాతాలో రైతు భరోసా జమ చేసిందని కేంద్ర ప్రభుత్వం జమ చేసిన తర్వాత కూడా ఈ ప్రభుత్వంలో చలనం రాకపోవడం సిగ్గుచేటు అని,రైతు వ్యతిరేక ప్రభుత్వం టిడిపి అని ఆయన మండిపడ్డారు. సీజన్ అయిపోతున్న కూడా ఇంతవరకు రైతు భరోసా గురించి మాట్లాడకపోవడం చాలా బాధాకరమని, రైతులను బాధపెడితే ఏ ప్రభుత్వానికైనా పుట్టగతులు ఉండవని ఆయన పేర్కొన్నారు. ఇకనైనా రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయం, ఇన్పుట్ సబ్సిడీ మొదలగునవి సకాలంలో అందకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లక్కినేని ప్రభాకర్, లక్ష్మీనారాయణ, బాలఓబయ్య, లక్ష్మి నరసయ్య మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యకు ఊపిరి పోసిన అనంతన్ మాస్టర్

- విజయభారతి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు కితాబు

విశాలాంధ్ర -మదనపల్లె : కరాటే అభ్యాసన ద్వారా శారీరక,మానసిక దృఢత్వం కలుగుతుందనే విషయాన్ని నేటి యువత గ్రహించాలని విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు పేర్కొన్నారు. ఒకినావా గొజిరియో దూ ఫెడరేషన్ వ్యవస్థాపకులు మహాగురు సోకేసార్ అనంతన్ పుట్టిన రోజు సంద ర్భంగా అంతర్జాతీయ కరాటే మాస్టర్ల దినోత్సవం మంగళవారం మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు ముఖ్య అతిథిగా విచ్చే శారు. ఈ సందర్భంగా విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతుకు కరాటే విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.సేతు చేతులమీదుగా సన్మాన గ్రహీతలు కరాటే బ్లాక్ బెల్ట్స్ టీ.మహేశ్వర్, ఎస్.మొహమ్మద్ ఇమాన్, ఎస్.మోహిబుల్ రెహ్మాన్, ఎస్. కాలేషా మస్తాన్, ఎస్.మహమ్మద్ ఉమర్, కె.లాస్య, టి.తేజిత్. పి.అప్సాత్ బాషా,కె.తనుష్ కుమార్ రెడ్డి,ఎస్ జైత్రమాదు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ అక్టోబర్ 15 కరాటే మాస్టర్ల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా వుందన్నారు.కరాటేపై అవగాహన, శారీరక మానసిక దృఢత్వం తదితర అంశాలపై నేటి యువతకు స్ఫూర్తి కలిగించాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ క్యాటగిరిలో ప్రతిభ కనబరిచిన కరాటే మాస్టర్లకు ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ కరాటే అభివృద్ధి కోసం మహాగురు సోకే సార్ అనంతన్ చేస్తున్న కృషిని కొనియాడారు.ఆయన పుట్టిన రోజు సందర్భంగా అక్టోబర్ 15న అంతర్జా తీయ కరాటే మాస్టర్ల దినోత్సవం జరుపుకోవా లని పిలుపు నివ్వడం జరిగిందన్నారు.ప్రభుత్వం కరాటే మాస్టర్లకు చేయూతనివ్వాలని కోరారు. ఈ సమావేశం లో సీనియర్ కరాటే మాస్టర్లు టి.మహేశ్వర్,షేక్ మిస్బా, కరాటే విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

విశాలాంధ్ర - బద్వేలు : పల్లె పండుగ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని గోపవరం ఎంపీడీవో రామనాథరెడ్డి అన్నారు.నియోజకవర్గం లోని మంగళవారంగోపవరం మండలంలో రూ,కోటి 26 లక్షల వ్యయంతో పల్లె పండుగ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బేతాయపల్లి సచివాలయం సమీపంలో రూ, 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం వైయస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఎంపీడీవో రామనాథరెడ్డి మాట్లాడుతూ వారం రోజులు పాటు పల్లె పండుగ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలన్నారు . మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పరుస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మీదేవితెలుగుదేశం పార్టీ నాయకులు కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి విజయ్ కుమార్ పి ఆర్ ఏ ఈ శ్రీనివాసులు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీహరి ఆయా శాఖాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువతకు అబ్దుల్ కలాం ఆదర్శం

విశాలాంధ్ర - బద్వేలు : నేటి తరానికి ప్రేరణగా నిలిచిన డాక్టర్ పిజే అబ్దుల్ కలాం 93వ జయంతి కార్యక్రమం బద్వేల్ పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన మహనీయుడు డాక్టర్ పి జే అబ్దుల్ కలాం అని ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుంది అని అన్నారు రాష్ట్రపతిగా పనిచేసి భారతరత్న అవార్డు గ్రహీతగా పొందిన మహనీయుడు అన్నారు ఆయనను స్మరిస్తుకోవడం మనందరి బాధ్యతగా ఉందన్నారు ఆయన పట్టుదల క్రమశిక్షణ జ్ఞాన విజ్ఞానంతో ఇంజనీరుగా శాస్త్రవేత్తగా పనిచేసిన ఆయన సేవలు దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయి అన్నారు ఆయన జయంతి కార్యక్రమం మనం జరుపుకోవడం ఆనందంగా ఉందని అటువంటి మహనీయుల జయంతి ఉత్సవాలు జరుపుకొనుట మన కర్తవ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న ఆర్గనైజింగ్ కార్యదర్శి ముండ్ల పాటి పిచ్చయ్య ఉపాధ్యక్షులు ఏ లక్ష్మిరెడ్డి శ్రీరాములు సుబ్బరాయుడు ఇస్మాయిల్ గ్రేసియ స్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

దివ్యాంగ కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధి లోని ముద్ద నూరు వెళ్లే మార్గంలోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో మంగళవారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి సమకూర్చిన నిత్యావసరాలను సుమారు 30 దివ్యాంగ కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరప్రసాద్ , వైఎస్ఆర్పిపి పట్టణ కన్వీనర్ హాలు గంగాధర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి ఆమె ఆత్మశాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనంపాటించి ఘననివాళి అర్పించారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, పౌరసరఫరాలసంస్థ మాజీ డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, నూర్ భాషా సంఘం తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు ఓతూరు రసూల్ , కౌన్సిలర్లు కిషోర్,రాజశేఖర్ రెడ్డి, ఖాదర్, కాంతమ్మ, నాయకులు హరి, చలపతి, భాస్కర్ రెడ్డి, సోఫాలవీరా, సారే రాజేష్, బలిజపల్లి గంగిరెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర – కొండాపురం: కొండాపురం తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన గురప్ప కు సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు పి. వెంకటరమణ, సుబ్బారావు ల ఆధ్వర్యంలో శాలువ కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కారం చేశారు. గతంలో ఆయన చాలా సంవత్సరాలు కార్యాలయం నందు వివిధ హోదాల్లో పనిచేసారు. ఇక్కడ ప్రతి ఒక్కరికి సుపరిచితిడే కావడం తో పనులు త్వరితగతిన పూర్తవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంనకు వచ్చే వారికి ఎప్పుడు అందుబాటులో ఉండి పరిష్కారం చూపుతామని ఆయన భరోసా కల్పించారు.

రిమ్స్‌లో స్విమ్స్ వైద్యుల పరిశీలన...

విశాలాంధ్ర-కడప : డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ, విజయవాడ వారి తరఫున కడపలో ప్రభుత్వ వైద్య కళాశాల(రిమ్స్)లో మంగళవారం తిరుపతి స్విమ్స్ వైద్య బృందం పరిశీలన చేశారు. ప్రస్తుతం కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో గైనకాలజీ, డెర్మటాలజీ, పీడియాట్రిక్ విభాగాలకు సంబంధించి పిజి సీట్లను పెంపుదల చేసేందుకు కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, అడిషనల్ డి ఎం ఈ డాక్టర్ ఏ. సురేఖ ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వారికి ప్రతిపాదనలు పంపారు. యూనివర్సిటీ తరఫున తిరుపతి స్విమ్స్ వైద్య బృందం డాక్టర్ కిరీటి, డాక్టర్ శ్రీదేవి, ఇతర వైద్య బృందం విచ్చేశారు. వీరి పరిశీలన నివేదిక మేరకు డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ వారి సిఫారసుతో కడప ప్రభుత్వ వైద్య కళాశాల తరఫున ఎన్ఎంసికి ప్రతిపాదనలు పంపించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ సురేఖతోపాటు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. విజయభాస్కర్ రెడ్డి, గైనకాలజీ విభాగాదిపతి డాక్టర్ లక్ష్మీ సుశీల, పీడియాట్రిక్ విభాగాధిపతి డాక్టర్ వంశీధర్, డెర్మటాలజీ విభాగాల హెచ్ ఓ డి లు, వైద్య బృందం పాల్గొన్నారు.



దోమలదే పైచేయి !

కానరాని ఫాగింగ్ - ప్రబలుతున్న రోగాలు- పట్టించుకోని అధికారులు



విశాలాంధ్ర-యర్రగుంట్ల : అడపాదడపా వర్షాలు పడుతున్నాయి. గోతుల్లో, ఇళ్ల ముందు నీరు నిల్వ ఉంటోంది. దోమలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు జ్వరాల బారిన పడిన వారితో కిక్కిరిసి ఉంటు న్నాయి. ఈ సమయంలో నగర పంచాయతీపై దోమలు పెరగకుండా చేయాల్సిన బాధ్యత ఉంది. అయితే చాలా చోట్ల ఆ చర్యలు లేవు. యంత్రాంగం దోమల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చాలా ప్రాంతాల్లో పారిశుధ్యం లోపించింది. చాలాచోట్ల మురుగునీరు నిలిచిపోయింది. దోమలు వృద్ధి చెందుతు న్నాయి. ఫలితంగా జనం రోగాలబారిన పడుతున్నారు. పట్టణంలో వేలాది మంది జనం నివసిస్తున్నారు. అనేక వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉంది. దీనికి తోడు ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మురుగునీరు నిలుస్తోంది. దోమల బెడద తీవ్రమైంది. సీజనల్ వ్యాధులు ప్రబలుతుం డడంతో చాలా మంది అస్వస్థతకు గురవుతున్నారు. పట్టణంలో దోమల నివారణ చర్యలు కానరావడం లేదు. కాలువల్లో సిల్ట్ పేరుకుపోయినా సకాలంలో తొలగించడం లేదు. ప్రతి శుక్రవారం ఫ్రైడే..డ్రైడే కార్యక్రమాలు నామ మాత్రంగా నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దోమల నివారణ విషయంలో పురపాలిక అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ప్రజారోగ్యంపై దృష్టి సారించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఏటా కోట్లాది రూపాయలు పన్నుల రూపంలో చెల్లిస్తున్నారు. దోమల నివారణకు అవసరమైన యంత్రాలు, నిధులు మంజూరు చేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దోమ ల నివారణకు ప్రజలు తమ సొంత డబ్బులు ఖర్చు చేయా ల్సి వస్తోంది. ప్రతినెలా సరాసరిన ఒక్కో కుటుంబం జెట్ కాయిల్స్, లిక్విడ్ తదితరాలకు గాను రూ.200 వరకు ఖర్చు చేస్తున్నారు. పట్టణంలో ప్రతినెలా దోమల నివారణకు లక్షలు వెచ్చిస్తున్నారు. రోగాలు ప్రబలిన ప్రాంతాల్లో అదన పు భారం పడుతోంది. ఆసుపత్రుల్లో రకరకాల వైద్య పరీక్షల పేరుతో రూ.3వేల నుంచి రూ.5వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పేరిట భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. పారిశుధ్య సమస్యలపై జనం నిత్యం ఆవేదన వ్యక్తం చేస్తున్నా చర్యలు శూన్యమే.

ఆర్జెడి అవినీతిపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి

రవి అవినీతి, అక్రమాలపై రిలేనిరాహార దీక్షలు పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల నందు విద్యార్థి యువజన సంఘాల నాయకులు జగదీష్, ఓబులేసు కత్తి నాగరాజు, రమేష్ (ఏఐఎస్‌యూ, పీఎస్‌వైఎఫ్, ఎన్డీఎస్ఎఫ్)ల ఆధ్వర్యంలో ఆర్జేడి రవి అవినీతి అక్రమాలపై పోస్టర్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆర్జేడి రవిని ఉద్దేశించి మాట్లాడుతూ కడప జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ సంయుక్త కళాశాలల అధికారిగా కొనసాగుతున్న రవిని వెంటనే ప్రభుత్వం సరెండర్ చేసుకోవాలని ఆయన చేసిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఆయన కడప జిల్లాలో ఒక కళాశాల ప్రిన్సిపాల్ గా ఉంటూ దాదాపు 15ఏళ్లుగా ఆర్ఐఓగా, డీవీఈఓగా ఆర్జెడిగా కొనసాగుతూ ఎయిడెడ్ ప్రభుత్వ లెక్చరర్ల పోస్టుల నుండి టైపిస్ట్, కాంట్రాక్ట్ లెక్చరర్ జూనియర్ అసిస్టెంట్ పోస్టుల వరకు అక్రమ వసూళ్లకు తెరలేపి ఇంటర్మీడియట్ విద్యను అవినీతి మయం లోని నెట్టడంలో ఈయన రాయలసీమ ప్రాంతంలో కీలక పాత్ర పోషించారని అలాగే గతంలో కడప బాలుర కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ ఉన్నప్పుడు అక్కడ అని చేసే ఒక లెక్చరర్ రామకృష్ణారెడ్డి అనే ఆయన అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినందుకు ఆయనను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన ఆర్ఐఓ హోదాలో రవి అతడిని వెనకేసుకొని రావడము అతను కూడ ఈ కేసులో కీలక బాధ్యత వహిస్తూ కేసు నమోదు కావడం జరిగిందని ఈ విశయంపై వారు ఇంకా వాయిదాలకు కూడ తిరుగుతున్నారు అని అలాగే చాలా కళాశాల నందు నాడు నేడు దాంట్లో ఎటువంటి విజిట్ చేయకుండా బిల్లులు చేసుకున్నారని అన్నారు. తాము గతంలో రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ గారికి ఫిర్యాదు చేస్తే ఇంతవరకు ఆయనపై చర్యలు తీసుకున్న దాఖలాలు అయితే లేవు తక్షణమే ఈయనను ప్రభుత్వానికి సరెండర్ చేసుకోవాలని అవినీతిపై విచారణ జరిపి సస్పెండ్ చేసుకోవాలని అవినీతిపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కోరుతున్నాము అని, ఆయన ఈవినీతి అక్రమాలపై స్వచ్ఛందంగా ఏసీబీ సీఐ, సీఐడీ విచారణ వేపించుకొని ఆయన నిజాయితీని రుజువు చేసుకోవాలని విధ్యార్థి, యువజన సంఘాలుగా మేం కొరుతున్నాం అని లేనిపక్షంలో ఈ సమస్యపై పెద్దఎత్తున రాష్ట్ర ఉద్యమాలకు అన్ని విధ్యార్థి సంఘాలను కలుపుకొని పిలుపునిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియజేశారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం కామనూరు గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్ కాంపౌండ్ వాలు మరియు ఎస్సీ కాలనీకి రోడ్డు నిర్మాణ పనులకు మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకొని అవసరమైన దానికి నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. కామనూరు ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 10లక్షల రూపాయలు అలాగే ఎస్సీ కాలనీకి, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 6లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ రెడ్డి, ఏఈ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని మండలంలోని గువ్వల చెరువు ఘాట్ లో టు వీలర్ లో వెళుతూ అదుపు తప్పి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు మండలంలో రెండు రోజుల కురిసిన వర్షానికి గువ్వలచెరువు ఘాట్లోని జలపాతానికి నీళ్లు వచ్చాయ అని చూడటానికి వెళ్లి తిరిగి వస్తుండగా గువ్వలచెరువుకు చెందిన షేక్ కరీం సాహెబ్ అదుపుతప్పి పడడంతో కాలు విరిగి తీవ్ర గాయాల పాల య్యారు గాయపడిన వ్యక్తిని గువ్వల చెరువు తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువనాయకుడు ఆజామ్ సొంత పనిపై కడపకు వెళుతూ గాయపడిన వ్యక్తిని చూచి తన వాహనంలో చికిత్స నిమిత్తం ఆసు పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు పలువురు ఆజామ్ అభినందిస్తున్నారు.

సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర -అట్లూరు : అట్లూరు మండలం వేమలూరు గ్రామంలో ఆరు పనులకు గాను 21.60 లక్షలు, కామ సముద్రం గ్రామంలో నాలుగు పనులకు గాను19.60 లక్షలు, ముత్తుకూరు గ్రామంలో నాలుగు పనులకు గాను 19.60 లక్షలు వ్యయంతో సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన బద్వేల్ మాజీ శాసన సభ్యులు విజయమ్మ అనంతరం గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి, సన్మానించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే విజయం మాట్లాడుతూ పల్లెపండుగ పంచా యతీ వారోత్సవాలు" రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు శంకుస్థాపనలు చేసిన పనులన్నీ త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

రేపు అగస్త్యేశ్వర ఆలయంలో చండి హెూమాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం (శివాలయం) లో రేపు గురువారం పూర్ణిమ సంధర్భంగా ఉదయం 6:00గంటలకు చండి హెూమము జరుగుతుందని, కావున ఆసక్తి ఉన్న భక్తులు ఈ హెూమములు చేయించుకొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలని ఆలయ ఈఓ కే.రామ చంద్రాచార్యులు, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డిలు తెలిపారు. హెూమములు చేయించుకొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని, హెూమాలు చేయించుకోవాలని అనుకున్నవారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన ఏసీపీ నాగరాజు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగము నందు అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ)గా బదిలీపై వచ్చిన నాగరాజు మంగళవారం ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డిని నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు. అనంతరం పట్టణంలో అక్రమ కట్టడాలు మాస్టర్ ప్లాన్ ప్రణాళికను అమలు చేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, వాటి మీద ప్రత్యేక దృష్టిని పెట్టాలని ఏసీపీకి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున తెలిపారు. మంగళవారం 4వ డివిజన్‌లో పూడిక తీత పనులను కమీషనర్ స్వయంగా పర్యవేక్షించారు. 4వ డివిజన్ పరిధిలో ది న్యూన్ హోల్‌లో ఉన్న చెత్త, చెదారాలను మున్సిపల్ సిబ్బంది ద్వారా తొలగింపజేశారు. అనంతరం ప్రజలు కూడ ఇళ్ళు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంటు రోగాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెత్త, చెదారాలు కాలువల్లో వేయ కుండా మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ నూర్ బాష పాల్గొన్నారు.

సూపర్ సిక్‌కు తూట్లు.. మద్యానికి టెండర్లా!!

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : ఎన్నికల ప్రచారంలోఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు తూట్లు పొడిచి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే మద్యానికి టెండర్లు పూర్తి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడుకే దక్కిందని వైసిపి కమలాపురం ఇన్చార్జ్ నరేన్ రామాంజులరెడ్డి ఎద్దేవా చేశారు. వైసిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక, డిఎస్సీ, సూపర్ సిక్స్ ఇలా ఏ ఒక్కటి అమలు చేయలేక పోయారని ఆదాయాన్నిపెంచుకోవడానికి మద్యం టెండర్లు పూర్తి చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్నా ఇంత వరకు బడ్జెట్ ప్రవేశ పెట్టలేదని, విజయవాడ వరద బాధితుల కోసం వచ్చిన విరాళాలపై లెక్క పక్క లేదని ప్రశ్నించారు. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులను ఇప్పటి వరకు దేనికి ఖర్చు చేశారో సమాధానం చెప్పాలన్నారు. 99కే నాణ్యమైన క్వార్టర్ మద్యం ఇస్తామంటున్న చంద్రబాబు నిత్యావసర వస్తువుల ధరలను మాత్రం అదుపుచేయ లేకపోయారని ఆరోపించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు మోతుకూరు సుబ్బరాయుడు, గుత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చీర్ల సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

వెలిగల్లు జలాశయంలో 2.348 టీఎంసీల నీటిమట్టం

విశాలాంధ్ర–గాలివీడు: అల్పపీడన కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వెలిగల్లు జలాశయంలో 2.348 టీఎంసీలకు నీటి మట్టం చేరుకుంది. జలాశయం మొత్తం సామర్థ్యం 4.64 టీఎంసీలు కాగా మంగళవారం నాటికి 2.348 టీఎంసీలకు నీటి నిల్వలు చేరుకున్నాయి. వాతావరణ శాఖ సూచనలతో భారీ వర్షాల కారణంగా ఈ నీటి నిల్వలు మరింత పెరిగే అవకాశం వుంది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 175 క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 22 క్యూసెక్కులుగా ఉందని ప్రాజెక్టు అధికారులు స్పష్టం చేశారు. ఇదిలా వుండగా గాలివీడులో 25.0 మి.మీ వర్షపాతం నమోదు కావడం విశేషం.

అభివృద్ధి చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా..

ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: కడప నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి, తాను ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టు ఉంటానని కడప నియోజకవర్గ శాసనసభ్యు రాలు రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని గాయత్రి టవర్స్ లో మంగళవారము ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో ఆ పార్టీ నాయకులు కాలువలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు చేశారని, ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని చెప్పారు. షామీరియా బ్రిడ్జి, లా కాలేజీ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి తాను కట్టుబడి ఉన్నానని, పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మంచినీటి సమస్యపై తాను వాటర్ గండి పంప్ హౌస్ పరిశీలించామని, నీరు సరఫరా అయ్యే పైపులు పాడైపోయినట్టు చెప్పారన్నారు. పుల్లగూర శేషయ్య హయాంలో ఏర్పాటు చేసిన పైపులైను 70 సంవత్సరాలు గడిచిందన్నారు. రూ,30 కోట్ల ఖర్చుతో నీటి సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా, వర్షాకాలంలో వర్షం నీటిని భూగర్భ జలాలుగా మార్చుకునేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. పూర్తి అయిన 400 టిడ్కో ఇండ్లను వైసీపీ అధికారంలోకి వచ్చి లబ్ధిదారులకు ఇవ్వకపోగా, మౌలిక వసతులు కల్పించలేదన్నారు. మౌలిక వసతులు కల్పించి, లబ్ధిదారులకు అందిస్తామన్నారు. ఇసుకపై జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. గత వైసిపి పాలనలో ఇసుక మాఫియా విచ్చలవిడిగా కొనసాగిందన్నారు. అధికారం అడ్డుపెట్టుకుని ఆ పార్టీ నాయకులు భూ దందాలు, ఆక్రమణలు అన్ని రకాల స్కాములు చేశారని ఆయన విరుచుకుపడ్డారు. పూర్వయ న టిట్కో ఇండ్లకు మౌలిక వసతులు కల్పించలేక పోయారని ఎత్తిచూపారు. సొంత జిల్లా వాసిగా వైఎస్ జగన్, నీటి సమస్య తీర్చలేకపోయారని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన 72 వేల కోట్ల అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు రూ,1500 ల పథకాలు త్వరలో అమలు అవుతాయన్నారు. వైసిపి నేతల విష ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని, సూపర్ సిక్స్ పథకాలన్నీ కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజాభిమానం పూర్తిగా కోల్పోయి ఎన్నికల్లో చిటికెలబడ్డ వైసిపి, వచ్చే ఎన్నికల్లో ఉనికే ఉండదని బల్ల గుద్ది చెప్పారు.

వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర–నందలూరు : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాగా పని చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వాలంటీర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్ర ప్రదేశ్ గ్రామ వార్డు వాలంటీర్స్ అసోసియేషన్ నంద లూరు వారు మంగళవారం ఎంపీడీవో సుజాతమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కలిగిస్తామని, 10వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు కావస్తున్నా ఇంకా జీతాలు కానీ ఉద్యోగ భద్రత గానీ కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రావాల్సిన పెండింగ్ లో ఉన్న జీతాలను, 10,000/- రూపాయల గౌరవ వేతనాన్ని తక్షణమే మంజూరు చేసి వాలంటీర్లను ఉద్యోగంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ వినతి పత్రాన్ని పై అధికారులకు ఫార్వర్డ్ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు సాయి కృష్ణ , సుబ్రమణ్యం రెడ్డి, కమాల్, సుధీర్ ,సునీల్, సుధా అబ్దుల్ రెహమాన్, మహిళా వాలంటీర్లు సుధారాణి, పావని నూతన ,ఉమామహేశ్వరి మాణిక్యమ్మ, జ్యోతి ,సుజిత ,కవిత తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: భారత భూమి కాలుష్య రహిత భూమిగా చేయాలన్నా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి సంకల్పంతో ఆయన జయంతి నాడు ప్రతి భారతీయుడు నడుంబిగించి మనకు జన్మనిచ్చిన అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి పెంచాలని వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సిద్దేశ్వర రావు తెలిపారు. నెహ్రూ యువకేంద్రం కడప వారి సహకారంతో వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ అద్భుత మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించామని వికసిత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శూలం లక్ష్మిదేవి తెలిపారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ అధినేత ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మొక్కలను నాటి పెంచడం బాధ్యతగా ప్రతి ఒక్క భారతీయుడు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ మహోన్నత కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న సంస్కృతి స్వచ్ఛంద సంస్థ అధినేత ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి వాళ్ల అమ్మ పేరు రవణమ్మ, రూరల్ సీఐ బాల మద్దిలేటి వారి అమ్మగారి పేరు ఆరోగ్యమ్మ, డాక్టర్ నరసింహ వారి అమ్మ గారి పేరు వెంకట సుబ్బమ్మ మీద మొక్కలను నాటారు. అలాగే శూలం లక్ష్మీదేవి అమ్మగారి పేరు నారాయణమ్మ మీద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సిద్దేశ్వర రావు వారి అమ్మ పేరు అనసూయమ్మ మీద, అలాగే ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్లు జి.రామాంజనేయ రెడ్డి, ఎం.శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు వారి అమ్మ గారి పేరు మీద మొక్కలను నాటారు అని శూలం లక్ష్మీదేవి తెలిపారు.

నష్టపోయిన పంట వివరములు నమోదు

విశాలాంధ్ర–నందలూరు: నష్టపోయిన పంట వివరములను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపడం జరుగుతుందని, రైతులకు తగిన సహాయం ప్రభుత్వం నుంచి అందజేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ చంద నాయక్ తెలిపారు. మండలంలోని పాటూరు, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో అధిక వర్షాలకు దెబ్బ తిన్న వరి పంటను ఆయన మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొలం లో నిలబడి నటు వంటి నీటిని ప్రత్యేక కాలువల ద్వారా బయటకి పంపించాలన్నారు. కింద పడిన వరిని కట్టలుగా కట్టాలని తెలిపారు. వరి కోతలను వర్షం తగ్గిన తర్వాత మాత్రమే చేపట్టాలని సూచించారు. రైతులకు వర్షాలు పడినపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముందుగా సాగు చెయ్యడం వంటి విషయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, షణ్ముఖ శ్రీనివాస్, పుష్పాంజలి, సాయిప్రియ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ రద్దు చేసి రైతులను కాపాడండి

విశాలాంధ్ర–రాయచోటి : వీరబల్లి మండల మట్లి పంచాయతీలోని మాండవ్య నదిలో ఇసుక రీచ్ రద్దు చేయాలని సర్పంచ్ సోమ వారం నాగార్జున ఆచారి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ శ్రీధర్ చామకూరికి వినతి పత్రం సమర్పించారు. ఇసుక రీచ్ మంజూరు చేయడం వల్ల నదీ పరివాహక ప్రాంతాల్లో బావులు బోర్లు ఎండిపోయి రైతుల పొలాలు పండించడానికి నీటిమట్టం తగ్గిపోయి. బీడు భూములుగా మారతాయని వీటిని దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని రైతులు కలెక్టర్‌ను వేడుకున్నారు. మట్లి, తాటిగుంట పల్లి, ఒడివీడు, సంగంవాండ్లపల్లి పంచాయితీల నడుమన వెళ్తున్న మాండవ్య నది మీద ఆధారపడి వ్యవసాయ భూములు ఉన్నాయి. మాండవ్య నది లోని నీటితో రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారు. మాండవ్య నది లేకుంటే ఆ భూములన్నీ బీడుగా మారతాయి. ఇక్కడ రైతులు, ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గత ప్రభుత్వ హయాంలో కూడా రెండేళ్ల క్రితం ఇక్కడ ఇసుక రీచ్ మంజూరు చేశారు. ప్రస్తుతం మట్లీ మట్లి పంచాయితీ మాండవ్య నదిలో ఇసుక రీచ్‌కు అనుమతులు ఇచ్చి వున్నారు. మాండవ్య నది పరీవాహక గ్రామాలకు చెందిన రైతులు, ప్రజల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నాము.

..అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) చేస్తున్నామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దన్నారు. అధికా రులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉన్నారని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమకు సమాచారం ఇస్తే వెంటనే వచ్చి సాయం అందిస్తామని చెప్పారు. వర్షాల వలన ఎటువంటి ఇబ్బందులు ఉన్న హెల్ప్ లైన్ నెం :- 99899 176247, 9490827676, 630330 8475 కి ఫిర్యాదు చేయచ్చునని అన్నారు.

సిమెంట్ రోడ్ల నిర్మాణాలతో పల్లె ప్రగతి

విశాలాంధ్ర-గాలివీడు: సిమెంట్ రోడ్లు నిర్మాణాలతోనే పల్లెలు ప్రగతి పథంలో నడుస్తాయని మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆయన మంగళ వారం మండలంలోని ఎగువగొట్టివేడు, పేరంపల్లి, గరుగుపల్లి పంచాయతీలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సిమెంట్ రోడ్ల నిర్మాణంతోపాటు త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి ప్రతి గ్రామంలో మంచినీటి బోర్లను వేయడం జరుగుతున్నదని తెలిపారు. అవసరమైన అన్ని గ్రామాలకు వాటిలోని పల్లెలకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం రెండు కోట్లతో సిమెంటుల్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఏనుగుల దాడిలోరైతు మృతి :చంద్రశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు : అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఏనుగుల దాడిలోరైతు చిన్న రాజ రెడ్డి మృతి చెందినట్లు జిల్లా బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు ఈ సందర్భంగా ఆయన మాటల్లాడుతూ ఏనుగుల దాడిలో మృతి చెందిన మోపిరెడ్డి చిన్న రాజారెడ్డి . ఇతను సామాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి ఇతనికి ఒక కుమారుడు ఒక కుమార్తె గలరని ఇతని స్వగ్రామం పీలేరు మండలం బందారు వాండ్ల పల్లె, కలదని తెలిపారు పీలేరు డి ఎఫ్ ఓ ఆఫీస్ వారికి ఏనుగుల సంచారం విషయం తెలిపినాకూడ వారు ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఏనుగుల దాడిలో మరణించిన చిన్న రాజారెడ్డి కుటుంబ సభ్యులకు 50 లక్షల రూపాయలు పరిహారం ఇప్పించి అతని కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కోరామని తెలిపారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటాం :ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప ప్రజలకు ఎప్పుడు అందు బాటులో ఉంటామని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి అన్నారు. మంగళవారం 25వ డివిజన్ మస్తాన్ వల్లి వీధిలో షేక్ రిజ్వాన్ హుస్సేన్ కుటుంబ సభ్యులు తన మిత్ర బృందం కార్యకర్తలతో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యు డు, ఎమ్మెల్యే మాధవి రెడ్డి సమక్షంలో తెలుగు దేశం పార్టీ చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడేవా రని ప్రస్తుతం తమ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక ప్రశాం తంగా ఉన్నారని చెప్పారు. తమకు రాజకీయ కుటుంబ నేపథ్యం ఉందని దాంతో కడప ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేయడమే ధ్యేయమన్నారు రాష్ట్ర ముఖ్యమం త్రి చంద్రబాబు విజన్ 2047 స్ఫూర్తి తో యువకులంతా తెలుగు దేశం పార్టీ లో చేరుతున్నారని రాము మిత్ర బృందాన్ని ఆమె అభినందించారు అనంతరం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో భూకబ్జాలు ఎక్కువ గా జరిగాయని వాటిపై దృష్టి సారించి వారందరికీ న్యాయం చేస్తామని చెప్పారు టిడిపి లో షేక్ రిజ్వాన్ హుస్సేన్, నాజియా లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2040 తోపాటు తమ ఎమ్మెల్యే కడప రెడ్డెమ్మ ఆర్ మాధవి రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి టిడిపి లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సి.సి రోడ్ల నిర్మాణం కోసం భూమి పూజ

విశాలంధ్ర - ముద్దనూరు : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో సి.సి రోడ్ల నిర్మాణం కోసం భూమి పూజ జరిగిందని ఎంపీడీఓ ముకుంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పల్లె పండుగ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా 10.70 లక్షలు అంచనా గల సి.సి రోడ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రామంలో సర్పంచు బి. రాజ్యలక్ష్మి, ఉపాధి సిబ్బంది,సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ పద్ధతులతో అత్యుత్తమ ఫలితాలు:వ్యవసాయ అధికారి మురళీధర్

విశాలాంధ్ర-గాలివీడు:వ్యవసాయ సాగులో ఉత్తమ పద్ధతులను ఆనుసరించి తక్కువ పెట్టుబడి సాయ యంతో అధిక దిగుబడులను సాధించి అత్యుత్తమ ఫలితాలు పొందవచ్చని వ్యవసాయ అధికారి మురళీధర్ పేర్కొన్నారు.మంగళవారం మండలం లోని పూలుకుంట,సీసీ పల్లెల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వారంలో ప్రతీ మంగళ, ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడంతో పాటుగా సంబంధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నదాతలను కలిసి సాగు కష్టాలు తెలుసుకుని నూతన దిగుబడులపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఖరీఫ్,రబీ సాగుల్లో నాలుగు నెలల వంతున "పొలం పిలుస్తోంది" నిర్వహించేలా ప్రణాళిక రూపొందించ్చినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సూచనలు,సలహాలు ఇస్తూ అవగాహన కల్పించారు.

ఏనుగుల గుంపు బీభత్సం

రైతును చంపిన ఏనుగుల గుంపు

విశాలాంధ్ర- పీలేరు : అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలో మంగళవారం ఏనుగుల గుంపు బీభవత్సం సృష్టించిన సంఘటన సంచలనమైంది. వారం రోజుల కిందట చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంలో ఏనుగులు గుంపు సంచరించింది. సోమవారం రాత్రి పులిచెర్ల మండలం నుండి పీలేరు మండలంలోని ఈ ఏనుగుల గుంపు వచ్చింది. ఇందిరమ్మకాలనీ, చిన్నగాండ్లపల్లె పరిసర ప్రాంతంలోకి చెరుకుని రాత్రంతా వ్యవసాయ పొలాలను తొక్కి ధ్వంసం చేశాయి. కాకులారంపల్లె, పంచాయతీ బందారపల్లెకు చెందిన చిన్న రాజారెడ్డి అసే రైతు ఉదయాన్నే పొలం వద్దకుచెరుకున్నాడు. అక్కడె మాటు వేసుకొని ఉన్న ఏనుగుల గుంపును గుర్తించని రైతు పై ఒక్కసారిగా డాడి చేసి చంపేశాయి. ఈ విషయం అందరికి తెలియడంతో ఏనుగుల గుంపును చూడడానికి పెద్ద ఎత్తున ప్రజలు అక్కడికి చెరుకున్నారు. దీంతో ఏనుగుల గుంపు ఇందిరమ్మకాలనీ సమీపంలోని మామిడితోటలోకి వెళ్లి తోటంతా తొక్కుతు తిరిగాయి, చుట్టూ జనాలు ఉండడంతో ఎటూ పోయే పరిస్థితి లేకపోవడంతో మామిడి తోటలోనే తిష్ట వేశాయి. వాటిని బయటకు పంపింపేందుకు మదనపల్లె డివిజన్ అటవీశాఖ అధికారులు. ఆధ్వర్యంలో విశ్వప్రయత్నం చేశారు.సమాచారం అందుకున్న పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమాంరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన రాజారెడ్డి రైతుకు నివాళి అర్పించారు.పీలేరు అర్బన్ సిఐ.యుగంధర్ ఏనుగుల గుంపు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యపేక్షించారు. స్థానిక ఎమ్మెల్యేతో కలిసి 'నేసెయ్ పై సెల్వం, సీఎంవో జగదీష్ట సిద్ధి మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుంచి

రూ.10 లక్షల నష్టపరిహారం చెక్కును అందజేశారు.

ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది- ఎమ్మెల్యే కిషోర్

ఏనుగుల దాడిలో మృతి చెందిన చిన్న రాజారెడ్డి రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం పీలేరు మండలం కాకులారం పల్లె పంచాయతీ బందార్ల వాండ్ల పల్లెకు చెందిన రైతు రాజారెడ్డి ఏనుగుల గుంపు దాడిలో మృతి చెందారు. ఈ నేపథ్యంలోసమాచారం అందుకున్న పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని పరిశీలించి అధికారులతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పీలేరు ఎమ్మెల్యే నల్లరి కిషోర్ కుమార్ రెడ్డి జరిగిన సంఘటన గురించి వివరించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పది లక్షలు చెక్కును ఎమ్మెల్యే కిషోర్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఏనుగుల భారీ నుండి పొలాల్లోకి రాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు కిషోర్ కుమార్ రెడ్డి వెల్లడించారు.మృతి చెందిన రైతు కుటుంబ సభ్యులకు పరామశించి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు నల్లారి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'బాలగొండ'కు అవార్డు జిల్లా ప్రతిష్టను పెంచింది

జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి డా. వల్లూరు బ్రహ్మయ్య

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : చరిత్ర అధ్యాపకులు బాలగొండ గంగాధర్‌కు రాష్ట్ర పర్యాటక ఎక్సలెన్స్ అవార్డు లభించడం జిల్లా ప్రతిష్టను పెంచినట్లయిందని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి డా. వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. గంగాధర్‌కు అవార్డు లభించిన సందర్భంగా మంగళవారం శిల్పకారుడు గొల్లపల్లి జయన్న ఆధ్వర్యంలో లలిత కళాభిరామ పింఛము సంస్థ ఆయనను ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా డా.వల్లూరు బ్రహ్మయ్య మాట్లాడుతూ గంగాధర్ చరిత్ర అధ్యాపకుడు మాత్రమే కాదని చారిత్రక అంశాలపై లోత్కైన పట్టుదల వ్యక్తి అని ముఖ్యంగా రాయలసీమ పర్యాటకంపై పట్టుగల వ్యక్తి అని అన్నారు. ఆ ఆసక్తి ఆయన్ను అవార్డు సాధించగలిగేలా చేసిందన్నారు. ప్రొద్దుటూరు జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ మోరంరెడ్డి వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ టూరిజం అభివృద్ధి కోసం కడప నగరంలోని రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి లాంటి సంస్థలకు లలిత కళాభిరామ పింఛము తదితర సంస్థలు తోడుగా నిలుస్తున్నాయని అందుకే ఈ ప్రాంతంలో పర్యాటకంపై ఎక్కువ అవార్డులు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. జానమద్ది సాహితీ పీఠం మేనేజింగ్ ట్రస్టీ జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ మన జిల్లాలో రాయలసీమ టూరిజం అభివృద్ధికి చేస్తున్న కృషికి మరిన్ని అవార్డులు ఇచ్చినా సరిపోవని అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య పూర్వ అధ్యక్షులు లయన్ పోతుల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అవార్డు గ్రహీతను ప్రోత్సహించేందుకు మన జిల్లా కళాకారులు జయన్న హైదరాబాద్ నుంచి తన బృందంతో రావడం అభినందనీయమన్నారు. వరాయలసీమ టూరిజం సంస్థ ప్యాట్రన్ పద్మప్రియ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజులు,గొల్లపల్లి జయన్న ఈ సందర్భంగా శిల్పకారుడు జయన్న, మంజుల దంపతులు అవార్డు గ్రహీత బాలగొండ గంగాధర్‌ను ఘనంగా సత్కరించారు.

సంజీవరాయణి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట రామాలయం ఎదురుగా ఉన్న సంజీవరాయనికి టిటిడి అధికారులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి పట్టు వస్త్రాలు గజమాల సమర్పించారు. మంత్రాలతో పూజలు నిర్వహించారు. స్వామివారిని శోభయమనంగా అలంకరించి భక్తులకు దర్శనాలకు అనుమతించి తీర్థప్రసాద్ వితరణ గమనించారు.

ఇంటిలోకి దూసుకెళ్లిన లారీ

విశాలాంధ్ర - ముద్దనూరు : స్థానిక రైల్వే గేట్ దగ్గర బ్రేక్ ఫెయిల్ అయిన లారీ ఇంటి లోకి దూసుకేళ్లిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. సిఐ దస్తగిరి తెలిపిన వివరం ప్రకారం ముంబై నుండి కార్బన్ పొడి లొడ్డుతో వస్తున్నా బ్రేక్ ఫెయిల్ కావడంతో రైల్వే గేట్ వేసి ఉండగా అక్కడే ఆపుకొని ఉన్న కార్,ఆటో ఢీకొని ఇంటిలోకి దూసుకెళ్లడంతో సమయానికి అక్కడ ఎవరు లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు , కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని సిఐ దస్తగిరి తెలిపారు. కాగా పట్టణంలోని ప్రజలు లారీని చూసి భయ భ్రాంతులకు గురయ్యారు. ఇటువంటి సంఘటన ఇంతకుముందు మూడు సార్లు జరగడంతో ప్రజలు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందని బయపడుతున్నారు, ఇప్పటికైనా ఈ రోడ్‌లో భారీ వాహనాలు రాకుండా బైపాస్ రోడ్ మీద వాహనాలు పంపించాలని సంబదించిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

అబ్దుల్‌కలామ్ గొప్ప దార్శనికుడు : తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న, క్షిపణి పితామహుడు స్వర్గీయ ఎపిజె అబ్దుల్ కలామ్ గొప్ప దార్శనికుడని ఏఐసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి కొనియాడారు. వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం అబ్దుల్ కలామ్ 93వ జయంతి వేడుకలు ఆ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా తుసి రెడ్డి మాట్లాడుతూ స్వయం కృషి,స్వీయ ప్రతిభ తో ఒక సామాన్యుడు మాన్యుడు,అసామాన్యుడు కాగలడని రామేశ్వరం నుండి రాష్ట్రపతి భవన్ వరకు వెళ్లగలని నిరూపించారన్నారు. రక్షణ,అంతరిక్ష,వైద్య,మానవ రంగా కోసం కృషి చేసిన శాస్త్రవేత్త అన్నారు.అగ్ని,పృథ్వీ క్షిపణు రూప శిల్పి కలాం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, వేమా రాజా, వేమయ్య,బద్రి,రవి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం అక్కడే: జెవివి

విశాలాంధ్ర- పులివెందుల: పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం కూడా అక్కడే ఉంటుందని జన విజ్ఞానవేదిక జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా పేర్కొన్నారు. చేతుల పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి రోజు భోజనం చేసే ముందు ఆ తర్వాత చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు.ఆ మేరకు ప్రతి ఏటా పాఠశాలల్లో శుభ్రతపై అవగాహన కల్పించడం కోసం విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేస్తారని సనావుల్లా వెల్లడించారు.

సింహాద్రిపురంలో ఉత్సాహంగా పల్లెపండగ

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురంలో ఎంపీడీవో కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం పల్లెపండగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు పల్లెపండగ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో అత్యవసమైన వాటికి తొలి ప్రాధాన్యతనిస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతిపాదనలు ప్రభుత్వం ఆధ్వర్యంలో పరిశీలిస్తారన్నారు. ఆ తర్వాత ప్రతిపాదనల ఆధారంగా వివిధ పనుల నిర్మాణం అమలు చేస్తారని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన పంచాయతీరాజ్ వ్యవస్థను చక్కదిద్దేందుకు ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో పల్లెపండగ పేరిట సరికొత్త ప్రాయోజిత కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

అధిక వర్షాలకు పంట జాగ్రత్తలు : వ్యవసాయ అధికారిని ఓ రమాదేవి

విశాలాంధ్ర- పీలేరు :ప్రస్తుతం ఉన్న తుఫాను హెచ్చరికల నేపథ్యంలో మన రాష్ట్రంలో ఈ నెల 17 వరకు అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున పీలేరు మండల వ్యవసాయ అధికారిని ఓ రమాదేవి బోడుమల్లువారిపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి హాజరై రైతులకు వివిధ పంటలలో అధిక వర్షాలకు తీసుకోవలసిన చర్యలు తెలియజేశారు. .ప్రస్తుతం వరి పంట వెన్ను మరియు గింజ పడే దశలో ఉన్నందున వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు మానిపండు తెగులు ఆశించకుండా ప్రోపికెనెజాల్ మందును లీటరు నీటికి ఒక మి.లీ. చొప్పున పిచికారి చేయాలని సూచించారు .నివారణకు 5% ఉప్పు ద్రావణాన్ని చేనుపైకి పిచికారి చేయాలని సూచించారు. రైతు సేవ కేంద్రాలలో ఈ పంట నమోదు ఖరీఫ్ 2024 కు సంబంధించి రైతులు జాబితాలో సామాజిక తనిఖీ చేయడం పర్యవేక్షించారు. ఈనెల 16వ తేదీ వరకు ప్రదర్శించి గ్రీవెన్స్ లు స్వీకరించడం జరుగుతుందని 18వ తేదీన తుది జాబితాను ప్రదర్శించడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బోడుమల్లువారిపల్లి రైతు సేవ కేంద్ర ఇన్చార్జ్ పల్లవి ,సర్పంచ్, రైతులు, పెద్దలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పన : మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర-సంబేపల్లి : నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లి మండలం, సంబేపల్లిలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

రాయచోటి నియోజకవర్గంలో మంచి నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సంబేపల్లి మండలం, అంబేద్కర్ కాలనీ నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మల్లెపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడు తూ.... రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలలో నీటి సమస్య పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. ముఖ్యంగా నీటి సమస్య అధికంగా ఉండడంతో చాలా గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నీటి సమస్య పరిష్కరించేందుకు ప్రతి గ్రామంలో నూతనంగా బోరు వేసి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువలు, మంచినీటి సమస్య వీధిలైట్లు తదితర సమస్యలన్నీ పరిష్కరించి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ కోసం పంట నమోదు జాబితా ప్రదర్శన

విశాలాంధ్ర-లింగాల: సామాజిక తనిఖీ కోసం ఈ పంట నమోదు జాబితాను ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వ్యవసాయాధికారి రమేష్ తెలిపారు. లింగాల మండలంలోని రైతు సేవ కేంద్రాలలో ఖరీఫ్ 2024 ఈ పంట నమోదు జాబితాను సామాజిక తనిఖీ అలాగే గ్రామ సభలను మంగళవారం పెద్దకూడాల, కామసముద్రము, కోమనూతల రైతు సేవ కేంద్రాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో ఈ పంట నమోదు ఖరీఫ్ 2024 కి సంబందించి పూర్తి అయినది అని, సామాజిక తనిఖీ కోసం ఈ పంట అర్హుల జాబితాను అన్ని రైతు సేవ కేంద్రల వద్ద ప్రదర్శిస్తునామాని ఈ జాబితాల పై రైతుల నుంచి అభ్యంతరాల స్వీకరణ కోసం రైతు సేవ కేంద్రాలలో గ్రామ సభలు నిర్వహిస్తునామాని తెలిపారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు వారి వివరాలు అనగా రైతుల పేర్లు ,సర్వే నెంబర్లను,విస్తీర్ణం,పంట సాగు పద్ధతి తదితర వివరాలు నమోదులో ఎక్కడైనా పొరపాటు జరిగి ఉంటే వాటిని సరి చేసుకోవాలని,అభ్యంతరాలు ఏవైనా ఉంటే వ్రాత పూర్వకంగా తెలియ చేయాలని తెలిపారు. అభ్యంతరాలను సరిచూసి 18వ తేదీ లోపు పరిష్కరిస్తామని తెలియజేసారు. ఈ ఖరీఫ్ పంట కాలంలో 6503 మంది రైతులకు సంబందించి 21481 ఎకరాలు పంట నమోదు చేయడం జరిగిందన్నారు.తుది జాబితా ఆధారం గానే పంట నష్ట పరిహారం, పంటల భీమా మరియు సున్నా వడ్డీ పంట రుణాలు వంటి వాటికీ అర్హత పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, హరిత,పవన్ రైతులు పాల్గొన్నారు.

మిస్సైల్ మ్యాన్‌కి ఘన నివాళులు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మిస్సైల్ మాన్ ఏపీజే అబ్దుల్ కలాం,93వ జయంతి వేడుకలను,ప్రజా సంఘ నాయకులు పల్లం నాగేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, భారతదేశనికి క్షిపిణిలు,రాకెట్లను తయారుచేసి శత్రు దేశాలకు ధీటైన సమాధానంగా మిస్సైల్ మ్యాన్‌గా భావితరాల విద్యార్థులకు నిరంతర విద్యార్థిగా విద్యను చివరి శ్వాస వరకు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తెలుగు యువత మండల అధ్యక్షుడు మాలేపాటి సురేష్ నాయుడు,మస్తాన్ శెట్టి, రెడ్డయ్యరాజు, శివ, జయరాం, శ్రీనివాసులు,ఆన్సర్ బాష, పాల్గొన్నారు.

ఎంపీడీవోను కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-సుండుపల్లె : మండల డెవలప్మెంట్ అధికారి ఎస్.సుధాకర్ రెడ్డిని టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు భగవాన్ సాయి రెడ్డి,టిడిపి నాయకులు మంగళవారం ఎంపీడీవోను కలిసినట్లు తెలిపారు. ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడంతో ఆయనను దృశ్యాలువాతో సన్మానించారు. మండలంలో పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీనేత చాన్‌బాషా,బాలకృష్ణ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎపిజె అబ్దుల్ కలామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: ఆర్డీవో భానుశ్రీ

విశాలాంధ్ర-పులివెందుల: భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ అబ్దుల్‌కలామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఆర్డీవో భానుశ్రీ పేర్కొన్నారు. పులివెందుల మునిసిపల్ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, కళాశాల జాతీయ సేవా పథకం, స్నేహిత అమృత హస్తం సేవాసమితిల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం డీన్ మాధవ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం కార్యక్రమం లో భాగంగా ఆర్డీవో భానుశ్రీ మొక్కలు నాటి, నీరు పోసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో వాతావరణ కాలుష్యం పెరుగుతున్న క్రమంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి నివేదిత, జయమ్మ,అరుణ,నజ్మా,ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్,సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాన కురిసిన వేళ.. అడుగు వేసేదెలా...!

విశాలాంధ్ర-తొండూరు: తుఫాను ప్రభావవం వల్ల అక్కడక్కడ వానలు కురుస్తున్నాయి. ఈ వానలకు చాలా ప్రాంతాలల్లో అధ్వానంగా ఉన్న రహదారులలో నడవాలంటే కష్టంగా ఉంది. అదే దారిలో నడుచుకుంటూ వెళున్న సమయంలో ఏదైనా వాహనం వెళితే బురనీరంతా మీద పడుతుంది. ఇందుకు తొండూరులో బురదమయమైన రహదారి ఓ ఉదాహరణ. ప్రభుత్వ పాలనతో రహదారుల అభివృద్ధి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటుంది. ఇప్పుడు పల్లె పండగ కార్యక్రమం గ్రామాలల్లో అత్యవసరమైన వాటికి ప్రాధాన్యత కల్పించడం ముఖ్య ఉద్దేశశం. ఈ క్రమలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న పల్లె వారోత్సవాలల్లో ఎన్డీయే నాయకులు ఉపన్యాసమిస్తున్నారు. మౌళిక వసతుల రూపకల్పన అంటూ వారు ఉపన్యాసాలల్లో దంచికొడుతున్నారు. ఈ ఐదేళ్ల ఏన్డీయే పాలనలో ప్రతి గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చడం కోసం పల్లెపండగ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. మరి గ్రామీణ ప్రాంతాలల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయన్న సంగతి వర్షం వచ్చినప్పుడు గుర్తుకు తెస్తోంది. ఎన్డీయే నాయకులు చెప్పినట్లు ఈ ఐదేళ్ల పాలనలో గ్రామీణ ప్రాంతాలు ఏ మేరకు అభివృద్ధి చెందుతాయో వేచిచూద్దాం

దేశ అభివృద్ధికి అబ్దుల్ కలాం సేవలు అమోఘం

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా కితాబు

విశాలాంధ్ర–మదనపల్లె : భారతదేశ క్షిపణి సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలాం అని ఎమ్మె ల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి టిడిపి నాయకులతో కలిసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం సమీపంలోని ఓ సామాన్య కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా,క్షిపణి శాస్త్రవేత్తగా భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.1998లో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజపేయి నేతృత్వంలో ఆపరేషన్ శక్తి పేరిట పోఖ్రాన్–%××% అణుపరీక్షలను విజయవంతంగా నిర్వహించి భారతదేశాన్ని పూర్తిస్థాయి అణ్వస్త్ర దేశంగా మారడంలో ఆయన పాత్ర అమోఘమైందన్నారు.నేటి శాస్త్రవేత్తలు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ప్రభాకర్ రెడ్డి,రాజగోపాల్,ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి,టిడిపి నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఎస్.ఎం.రఫీ,జేసీబీ మధుసూదన్ రెడ్డి,షంషీర్, కంచర్ల మల్లికార్జున నాయుడు,శ్రీనివాసులు నాయుడు, సహదేవ నాయుడు,నాగార్జున బాబు,సంగం శ్రీనివాసులు, గౌస్ అజాం,జీవి నాయుడు,బాలమాలి శేఖర్,మల్లికార్జున, ఎన్ఎల్ఎఫ్ ఫౌండేషన్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దరాజు పల్లి పాఠశాల విద్యార్థులు రాష్ట్ర గేమ్‌కు ఎంపిక

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండలంలోని పెద్ద రాజు పల్లె జిల్లా పరిషత్ పాఠశాల నందు చదువుతున్న విద్యార్థి, ఆర్. ఖాజావల్లి అనే విద్యార్థి క్రీడా పోటీ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు, రామణ రావు, వ్యాయమ ఉపాధ్యాయుడు వెంకట రమణ, (పిడి) విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయులు మాట్లాడుతూ ఖాజావల్లి విద్యాతో పాటు క్రీడారం గంలో ఉత్సాహంగా పాల్గొంటూ డిస్కస్ త్రో మేన్స్ భాగం గా పోటీపడి సాధించారని అందులో భాగంగానే రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల విద్యార్థులు కలిసి ఆ విద్యా ర్థిని అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమ యూనివర్శిటీ రిజిస్ట్రార్‌గా డా.బోయ విజయ కుమార్ నాయుడు

విశాలాంధ్ర–కడప వైవీయూ : యోగి వేమన యూనివర్సిటీ, డిపార్ట్మెంట్ ఆఫ్ మెటీరియల్స్ సైన్స్ అండ్ నానోటెక్నాలజీ సహ ఆచార్యులు డాక్టర్ బోయ విజయ కుమార్ నాయుడు రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమితుల య్యారు. ఈయన విశ్వవిద్యాలయంలో శాఖ అధిపతిగా , బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్గా, రాష్ట్రీయ ఉచ్చరత్ శిక్ష అభియాన్ సమన్వయకర్తగా, ట్రాన్స్పోర్ట్ విభాగ సమన్వయకర్తగా, వై వి యు ప్రవేశాల సహాయ సంచాలకులుగా,న్యాక్ కోర్ కమిటీ మెంబర్గా పనిచేశారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, యు జి సి రీసెర్చ్ ప్రాజెక్టుల తో పరిశోధనలు చేశారు. యు జి సి పోస్ట్ డాక్టర్ రామన్ ఫెలోషిప్, డీఎస్టీ యంగ్ సైంటిస్ట్ అవార్డు పొందారు. డా. విజయ కుమార్ నాయుడును వై వి యు ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ ఆచార్య రఘునాథరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య పి. పద్మ, వై వి యు అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

ఉప కులపతి కృష్ణారెడ్డి రాజీనామా చేయాలి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్

విశాలాంధ్ర–కడప రూరల్ : లైంగిక వేధింపులకు పాల్పడిన యోగి వేమన విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ఉప కులపతి కృష్ణారెడ్డి వెంటనే రాజీనామా చేయాలని లేనిపక్షంలో 23న వైవియు ముట్టడి చేస్తున్నామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐ వైఎఫ్) జిల్లా కార్యదర్శి వి. గంగా సురేష్ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)జిల్లా కార్యదర్శి జి. వలరాజులు తెలిపారు. మంగళవారం రారా గ్రంథాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ లైంగిక వేధింపులకు పాల్పడిన కృష్ణారెడ్డి విశ్వవిద్యాలయంకు ఇన్ ఛార్జ్ వి సి ఉండడంతో విద్యార్థి నీలు విశ్వవిద్యాలయంలో చేరాలంటే భయాం దోళనకు గురవుతున్నారు. చిన్న ఉద్యోగులు ఎవరైనా తప్పు చేస్తే ఉన్నత అధికారి దండిస్తారు అలాంటిది ఉన్నత అధికారే లైంగిక వేధింపులకు పాల్పడితే విద్యార్థులకు మహిళలకు ఉండదన్నారు. కృష్ణా రెడ్డి గతంలో వైసీపీకి అనుకూలంగా ఉండి మచిలీపట్నం లోని కృష్ణ యూనివర్సిటీకి రిజిస్ట్రార్ గా ఉన్నప్పుడు విశ్వవిద్యాలయం గెస్ట్ హౌస్‌లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్నారు. తన పదవి కాలం ఉండగానే పదవిని వదులు కొని సొంత యూని వర్సిటీకి వచ్చారన్నారు. విద్యాల యంలో ప్రిన్సిపాల్ గా నియమితులైన నెల రోజుకే మహిళా ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, లైంగిక వేధింపులకు పాల్పడ్డారు ప్రిన్సిపాల్ గా తొలగిం చారు. లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కాల్ రికార్డులు కూడా బయట పడ్డాయి ఉన్నత విద్యాసంస్థలలో లైంగిక వేధింపులకు పాల్పడిన వారు ఉన్నత పదవులలో ఉండటం సమంజసం కాదు మహిళ విద్యార్థులు ఉద్యోగులు భద్రత ఉండదు కంచే చేను మేసిన చందంగా తయారవు తుందన్నారు కృష్ణారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నాయి అయినా సిగ్గు శరం లేకుండా ఇంకా పదవిలో కొనసాగుతా ఉన్నాడు. తక్షణమే రాజీనామా చేసి పదవి నుండి వైదొలగాలి లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శివశంకర్, నగర కార్యదర్శి తేజ, సహాయ కార్యదర్శి చంద్ర లు పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : పల్లె పండుగతో ప్రతి ఊరి ప్రగతికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని వివిధ గ్రామపంచాయి తీలు విపిఆర్ కండ్రిక, వెంకటాండ్డిపల్లి అరుంధతివాడ తదితర గ్రామాలలో సిమెంట్ రోడ్డు నిర్మాణాల కొరకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం నుంచి వర్షం కురుస్తున్నా నియోజకవర్గంలో పర్యటించి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశామన్నారు.పారిశుధ్యం,తాగునీటి వసతి రహదారుల నిర్మాణ పనులు ప్రతి గ్రామానికి కల్పిస్తామన్నారు. ప్రారంభించిన పనులను సంక్రాంతి పండుగ లోపు పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో ముం దుకు పోతున్నా మన్నారు. ప్రతి గ్రామంలో జరుగు తున్న పనులను వివరాలను ప్రజలు దరికీ తెలియజేసేలా సమాచార బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. సామాన్యులు వచ్చి పనులు, నిధులు, నాణ్యత తెలుసుకునేలా అత్యంత పారదర్శకంగా వ్యవస్థను ఏర్పాటు చేస్తామ న్నారు.ఈ నెల అక్టోబర్ 14 నుండి 20 వరకు వారం రోజుల పాటు పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ గంగరాజు పుష్పలత,ఎసిబి నవీన్ బాబు,గౌరా రవితేజ, చీకటి చంద్రశేఖర్,వంకర చిన్నరెడ్డెయ్య,మల్లెల పెంచల య్య, తిమ్మిగారి సుబ్బ రాయుడు, వెంకటేష్,శీను,మద్దిన గిరినాయుడు, తెనేపల్లి చిన్న,హేమేశ్వర్ రెడ్డి,ఎన్ఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో విద్యార్థులకు అతిథి ఉపన్యాసం

విశాలాంధ్ర–మదనపల్లె: మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ లో నందు సివిల్ ఇంజనీరింగ్ విభాగము వారు విద్యార్థులకు అతిథి ఉపన్యాసము ను నిర్వహిం చారు. ప్రొఫెషనల్ టాక్ ఆన్ గ్రౌండ్ ఇంప్రూవ్‌మెంట్ టెక్నిక్స్ పై నిర్వహించిన ఈ కార్యక మానికి రిసోర్సు పర్సన్ గా డాక్టర్ వెంకట కోటేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్ & హెడ్ (సివిల్ ఇంజనీరింగ్) వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, హైదరాబాద్ పాల్గొన్నారు. కార్యకమం లో ఆయన మాట్లాడుతూ నేల మెరుగుదల అనేది సాధారణంగా పేలవమైన నేల పరిస్థితు లను మెరుగుపరచడానికి యాంత్రిక మార్గాలను ఉపయో గించడం అని, నేల మెరుగుదల పద్ధతులు మట్టి ద్రవ్యరాశి యొక్క ఇంజనీరింగ్ లక్షణాలను మెరుగుపరుస్తాయి అని అన్నారు. , ఇది ప్రాజెక్ట్ పనితీరు అవసరాలకు అనుగు ణంగా చికిత్స చేయబడుతుంది. నేల మెరుగుదలకు సాధారణ కారణాలు, బేరింగ్ సామర్థ్యాన్ని మెరు గు పర చడము, సాంద్రత పెంచడము, స్థావరాలు మరియు పారగమ్యతను నియంత్రించడము, ద్రవీకరణను తగ్గించడము, వాలు స్థిరత్వాన్ని పెం చడము వంటివి ముఖ్య మని ఆయన అన్నారు. డైనమిక్ సంపీడనం, జెట్ గ్రౌటింగ్, డీప్ సాయిల్ మిక్సింగ్, గ్రౌండ్ ఫ్రీజింగ్, సున్నం స్థిరీకరణ మొదలైనవి సాధారణ నేల మెరుగుదల పద్ధతులు అని ఆయన అన్నారు. గ్రౌండ్ ఇంప్రూవ్‌మెంట్ టెక్నిక్ రంగం వేగంగా విస్తరిస్తోంది. దీనికి చాలా పరిశోధన మరియు నిర్మాణ సామగ్రి యొక్క సంపీడన లక్షణాలు మరియు సాధ్యాసాధ్యాలకు సంబంధించిన కొన్ని ఫీల్డ్ సమస్యలను పర్యవేక్షించడం చాలా అవసరం అని అన్నారు. విద్యార్థులు ఈ రంగం పై అవగహన పెంచుకోవాలని ఆయన న్నారు. కార్యకమం లో విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్, సుధీర్ మరియు అనిత లు పాల్గొన్నారు.

నేడు తుమ్మలపల్లెకు 'ఆది', 'భూపేష్' రాక

రూ.56లక్షల పనులకు భూమిపూజ

విశాలాంధ్ర–యర్రగుంట్ల : మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామానికి నేడు బుధవారం స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, నియోజ క టవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి రానున్నారు. ఈ సందర్భంగా వీరు గ్రామంలో రూ.56 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు భూమిపూజ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. నేటి ఉదయం 9 గంటలకు గ్రామానికి నాయకులు విచ్చేస్తున్న నేపథ్యంలో స్థానిక ఎన్డీఏ కూటమి శ్రేణులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు పూర్తిచేశారు.

శివపురంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర – మైదుకూరు : మైదు కూరు మండలంలో శివపురం గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న కె వి కె శాస్త్రవేత్త వీరయ్య మరియు ఏడిఏ కృష్ణమూర్తి మండల వ్యవసాయ అధికారి పి ప్రసన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ప్రస్తుత వరిలో వచ్చే చీడపీడలను ఏ రకంగా అరికట్టాలో తెలియజేయడం జరిగింది. మరియు రైతులందరూ భాస్వరం ఎరువులను దుక్కిలో వేసుకోవాలి యూరియా పొటాషి ఎరువులను పై పాటుగా వేసుకోవాలి 20 రోజులకు మరియు 45 రోజులకు వేసుకోవాలి జొన్నలో వచ్చే కాండం తొలిచూపురుగు నివారణకు కార్బోఫ్యూరాన్ గులికలను సుడిలలో వేసుకోవాలితెలిపారు.

నేడు పల్లె పండుగ

విశాలాంధ్ర – రామాపురం : మండలంలో నేడు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా బుధవారం రాష్ట్ర రవాణా శాఖ యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేపడుతున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తెలిపారు ఉదయం10 గంటలకు నల్లగుట్టపల్లి పంచాయతీలోని కేటీబీవీ వెళ్ళు దారిలో సిమెంట్ రోడ్డు భూమి పూజ 10:30 సరస్వతి పల్లి దళిత వాడకు వెళ్లే దారిలో సిమెంట్ రోడ్డు కు 11 గంటలకు రాచపల్లి పంచాయతీలో మూడు సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేపట్టనున్నట్లు తెలిపారు